నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

23.02.2026


# తెగిన 11 కెవి కరెంటు వైర్ వ్యక్తి మృతి



**నీలగిరి వార్తన్యూస్**

**భీమదేవరపల్లి మండల్:)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో ఆదివారం రోజున విద్యుత్ 11 కేవైర్ తెగి వ్యక్తి మృతి చెందిన ఘటనచోటుచేసుకుంది.. స్థానికుల వివరాల మేరకు 11కెవి వైర్ తెగి, స్తంభంపై ఇతర వైర్ల పై పడడంతో ఇంటి దగ్గర పిండి మిషన్ నడిపిస్తున్న శ్రీరామోజు వెంకటేశ్వర్లు కరెంట్ షాక్కు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. మృతుడు వెంకటేశ్వర్లకు భార్య, ఇద్దరు కుమారులు రమేష్, సురేష్ ఉన్నారు. కుటుంబం లో పెద్ద దిక్కు అయిన వ్యక్తిని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# నుకలమర్రి లో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఆదివారం జరిగిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు ఇచట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లిక్కిడి జితేందర్ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు పిట్టల వెంకటేష్ పెండ్యాల తిరుపతి శంకర్ మాజి సర్పంచ్ వకుళబరణం శ్రీనివాస్ బొడ్డు రాములు కాంగ్రెస్ యూత్ నాయకులు సోమినేని బాలు ఎదురుగట్ల మాజీ సర్పంచ్ కరుణాకర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సామాన్య ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్











**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సామాన్య ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణ పరిధిలోని 13 ,26 వార్డు వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.. లబ్ధిదారులు కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇచట నూతన పురపాలక సంఘం అధ్యక్షులు పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండా దాడి కి నిరసనగా, జరిగిన పరిణామాలపై బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు విలేకరుల సమావేశం నిర్వహణ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిన్న కామారెడ్డి శాసన సభ్యులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండా దాడి కి నిరసనగా, జరిగిన పరిణామాలపై బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడి కి వచ్చారు. ఆరోపణ చెందిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని వచ్చి డ్రామాలు చేశారు. మా నాయకుడు ఎమ్మెల్యే రమణ రెడ్డి కి ప్రాణ హాని ఉంది. వారికి తగు రక్షణ కల్పించాలి. నిన్న క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన తర్వాత రమణ రెడ్డి కి మద్దతుగా కామారెడ్డి కి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్, రావు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారిని, ఎమ్మెల్యే లు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్ ని, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని, బీజేపీ సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనాయణ ని మార్గ మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి కామారెడ్డి కి రానీయకుండా ఆదుకోవడం జరిగింది. ఎన్ని అరెస్ట్ లు చేసిన నీతిగా ఉన్న రమణ రెడ్డి జోలికి వస్తె ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని అన్నారు.

# బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు, పట్టణంలో పరిస్థితి ప్రశాంతం

## - శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యం - మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవులి - విద్వేషం చిమ్మితే కటకటాలే: సోషల్ మీడియాపై ' పోలీస్ డేగకన్ను'!- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిన్న రిలియన్స్ మార్ట్ వద్ద జరిగిన సంఘటనతో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడిన ఘటనపై ఇప్పటికే కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిలో 12 మందిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచాం, పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ స్పష్టం చేశారు.ఒక చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని కొందరు గుంపులుగా ఏర్పడి, శాంతియుతంగా ఉన్న పట్టణంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, గుంపులలో కొందరు రాళ్లు విసరడం వలన గాయాలు సంభవించాయని ఎస్పీ గారు చెప్పారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరైనా మతవిద్వేషాలను ప్రేరేపించేలా లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, విద్వేషాలను ప్రేరేపించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తేల్చి చెప్పారు.

బాన్సువాడ పట్టణంలో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ లో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ఆడియోలు, వీడియోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, అలాగే వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులను బాధ్యులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.



### కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు:

గత కొన్ని రోజులుగా కామారెడ్డి ప్రాంతంలో కాంగ్రెస్ మరియు బీజేపీ నాయకుల మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు శిశు మందిర్ భూముల విషయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు జరిగాయి.ఈ నేపథ్యంలో, నేడు ఉదయం 11 గంటల సమయంలో పోసానిపేట గ్రామానికి చెందిన గిరెడ్డి మహేందర్ రెడ్డి (టాటా పంచ్, నంబర్ టీ 07జ 5826) కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వైపు అతివేగంగా కారు నడుపుతూ, పోలీస్ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినప్పటికీ తన కారు ఆపకుండా వెళ్లడం జరిగింది. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించబడింది. పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి, నేరస్థుడైన గిరెడ్డి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇట్టి నిందితుడు గతంలో కూడా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్టు పోలీసులు గుర్తించారు.

# జిల్లా జోనల్ కో ఆర్డినేటర్ గా కృష్ణ

**కరీంనగర్ లీగల్ నీలగిరి వార్త:**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన స్టేట్ జోనల్ కోఆర్డినేటర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా వడ్లూరు కృష్ణ నియమిస్తూ జాతీయ ఆర్ జి పి ఆర్ ఎస్ చైర్ పర్సన్ సునీల్ పవర్ ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారు. కృష్ణ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉన్నారు. తన నియామనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర్ , తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన చైర్మన్ సిద్దేశ్వ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జోనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన కృష్ణ కు జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, భుక్య రజనీస్, నర్సింహ రెడ్డి, న్యాయ వాదులు సి హెచ్ శ్రీనివాస్, ముని వేణు గోపాల్, బి వేణు, కొత్తకోండ పరశురామ్, కిరణ్ అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం చేసిన నవాబుపేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య





- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యం
- కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ప్రతి పేద కుటుంబానికి అందుతాయి
- గ్రామ సర్పంచ్ అంతగిరి పల్లి ప్రభాకర్ - తిమ్మారెడ్డి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం గా పనిచేస్తాం- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పేట్ మండలం**

నవపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును గృహప్రవేశం చేసిన నవాబు పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య. నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ. నవాబు పేట్ మండలంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ముఖ్యమని అదేవిధంగా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఉచిత కరెంటు ఉచిత బస్సు లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు తేలేదని అదేవిధంగా పేద ప్రజలకు ఇల్లు ఇవ్వలేదని కండ్లకు కనిపించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాత్రమే చూపించారని పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రాన్ని



ముందుకు తీసుకు వెళుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి మాట్లాడుతూ నవాబుపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు ప్రస్తుతం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 18 ఇండ్లు మంజూరు కాగా అందులో ఐదు ఇండ్లు పూర్తి అయ్యాయని మరో ఐదేళ్లు పని చేస్తున్నారని అదేవిధంగా గ్రామంలో ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ అనంతగిరిపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగలి ప్రవళిక రాజు ఇల్లును గృహప్రవేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, నవాబు పేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, , నవాబు పెట్ మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ వంటిమినపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కరణం రఘు నవాబుపేట్ పుల్మామిడి గ్రామ సర్పంచ్ దాన నర్సింలు, యావపూర్ సర్పంచ్ ఎం లక్ష్మణ్, తిమ్మారెడ్డిపల్లి ఉప సర్పంచ్ టి మల్లేష్, జనార్దన్ రెడ్డి, కళ్యాణ్ రావు, తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం మన ప్రాంత ప్రజలకు

## - అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేస్తూ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఈరోజు శ్రీనిధా డయాగ్నోస్టిక్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులు విచ్చేశారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. శ్రీనిధా మాట్లాడుతూ.. సామాన్యులకు అందుబాటు ధరలో, నాణ్యమైన పరీక్షలు అందిస్తున్నామని లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన ల్యాబ్ పరికరాలు మా ప్రత్యేకత అని రోగులకు ఇంటికి వెళ్ళి శాంపిల్స్ సేకరించడం కూడా జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో లో బీజేపీ నాయకులు , శ్రీనిధా డయాగ్నొస్టిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# హయత్ నగర్ లో ఘనంగా డ్రీమ్ స్పేస్ ఎలక్ట్రికల్ షోరూమ్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

**ఫిబ్రవరి 22**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ స్పేస్ ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంను డ్రీమ్ స్పేస్ గ్రూప్ భాగస్వామి నూనె సందీప్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలకు పరిష్కారం కేవలం ఎలక్ట్రికల్ వాహనాలేనని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛ మైన గాలిని అందించడమే మన బాధ్యత, అందుకే ఈ వ్యాపారం లోకి అడుగు పెట్టడం జరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలతో పోలిస్తే ఎలక్ట్రికల్ వాహనాల నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని, సామాన్యుడికి ఇది ఆర్థికంగా ఎంతో ఊటన కలిగిస్తుందని ఒకసారి చార్జింగ్ చేస్తే కిలోమీటర్ల వరకు ప్రయాణించే విసు లుబాటు, ఆధునాతన ఫీచర్లు మా షోరూ ంలో లభించే వాహనాలు అత్యాధునిక లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి అన్నారు. స్మార్ట్ కనెక్టివిటీ ఫాస్ట్ ఛార్జింగ్ సుదీర్ఘ వారంటీ వంటి ఫీచర్లు కస్టమర్లకు లభిస్తాయి అన్నారు. అమ్మకాల అనంతర సేవలు కేవలం వాహనాలు అమ్మడమే కాకుండా బెస్ట్ ఇన్ క్లాస్ సర్వీసింగ్ స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంచడమే మా ప్రాధాన్యత అని కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. హయత్ నగర్ లోని సన్రైజ్ హాస్పిటల్ ఎదురుగా ఇవి వెహికల్ షోరూం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇది ఎలెస్కో కంపెనీ బ్రాండ్ అని, ఇందులో బ్రోచ్, బ్రోచ్ బ్రో, ఈ రాయల్ సూపర్ వన్ అనే మూడు



వేరియన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. బ్యాటరీ వారంటీ మూడు సంవత్సరాలు, చార్జర్ వారంటీ ఒక సంవత్సరం, మోటారు వారంటీ ఒక సంవత్సరం ఉంటుందన్నారు. ఒకసారి ఛార్జ్ చేస్తే 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు అన్నారు. బ్రోచ్ మోడల్ 85,000, బ్రోచ్ బ్రో 90,000, ఈ రాయల్ వన్ సూపర్ 95,000 ధరల్లో అందుబాటులో ఉన్నా యన్నారు. కస్టమర్లకు ఈఎంఐ సేవలను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 24వ శాఖ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త: :**


హయత్‌నగర్‌లో భద్రాద్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 24వ శాఖను ఆదివారం ఘనంగా ప్రారంభించింది. బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, సంగారెడ్డి జిల్లా సహకార అధికారి మరియు జాయింట్ రిజిస్ట్రార్ సి. సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి బ్యాంక్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ లిమిటెడ్ అధ్యక్షులు మదన గోపాల స్వామి క్యాష్ కౌంటర్‌ను, అను బోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ తలసిల భరత్ కృష్ణ లాకర్ సౌకర్యాన్ని, మాలాజి రాము గోల్డ్ మరియు సేఫ్ లాకర్లను, బ్యాంక్ యజమాని శ్రీనివాస రెడ్డి కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించారు. బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ..భద్రాద్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తన సేవల విస్తరణలో భాగంగా హయత్‌నగర్‌లో 24వ శాఖను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. సామాన్య ప్రజలకు, వ్యాపారులకు అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలను అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కస్టమర్ల నమ్మకమే తమ బలమని, అత్యాధునిక సాంకేతికతతో కూడిన కంప్యూటర్ సెంటర్, భద్రతతో కూడిన సేఫ్ డిపాజిట్ లాకర్లు మరియు తక్కువ వడ్డీకే గోల్డ్ లోన్ వంటి సేవలను ఈ శాఖ ద్వారా హయత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు బ్యాంక్ సేవలను విస్తరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ శాఖ మేనేజర్ ఎం.వి. సత్యనారాయణ, బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, మద్ది పిచ్చయ్య, రంగా శ్రీనివాసరావు, ఇతర శాఖల మేనేజర్లు రామారావు, శ్యామ్ సుందర్, కమలాకర్, జగన్ మోహన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి తరం పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విద్య అవసరం

## - కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ





**తాండూరు, పిబ్రవరి 22 నీలగిరి వార్త :**

నేటి తరం పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విద్య అవసరం అని కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆదివారం తాండూరు మండలం జీనుగుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందీపని గురుకులం ఆవరణలో పలు భవనాలను ప్రారంభోత్సవం, శంకు స్థాపనల కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ ,తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఐతీ.పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి , పురం దేశ్వరి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, బాగయ్య కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం అయిన జిన్ గుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యను వ్యాపారం చేయకూడదనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఏకలవ్య ఫౌండేషన్ కు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.
ధీర్ఘకాలిక లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ అతి తక్కువ సమయంలోనే భారతదేశంలో ఉన్న అన్ని ప్రాంతల నుండి ప్రముఖులను ఫౌండేషన్ ఒకే వేదిక పైకి తేచ్చిందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి దేశానికి నాయకత్వం వహించే ఎంతో మంది నాయకులను, ఐఏఎస్ లను, శాస్త్రవేత్తలను, డాక్టర్స్ ను, లాయర్లను, అధికారులను ఎంతో మంది ప్రముఖులు ఈ ప్రాంతం నుండి దేశానికి ఫౌండేషన్ అందించబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడ అందరికి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్స్ పాఠశాల మన తాండూర్ లో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. యువతకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన తాండూర్ లో ఏటీసీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు, ఏకలవ్య ఫౌండేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేసిన పోలీసులు

**పెద్దపల్లి నీలగిరి వార్త:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కాల్వశ్రీరాంపూర్ పోలీసుల చొరవతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితునికి అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంధీల గ్రామానికి చెందిన ధబేటా శ్రీకాంత్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేంద్ర ప్రభుత్వ మొబైల్ గుర్తింపు వ్యవస్థ (సీఈఐఆర్) పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించారు. అనంతరం ఈరోజు బాధితునికి ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎవరైనా తమ సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా వెంటనే సంబంధిత వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విధానంతో పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానాస్పద వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు.



# మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కోలగని శ్రీనివాస్

- రూ.49 లక్షల అభివృద్ధి పనుల ఫైల్ పై తొలి సంతకం చేసిన మేయర్

- అభినందనలు తెలియజేసిన బిజెపి శ్రేణులు, నగరపాలక సంస్థ కమిషనర్ , కార్పొరేటర్లు, సిబ్బంది

**కరీంనగర్ బ్యూరో నీలగిరి వార్త:**

కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా కొలగని శ్రీనివాస్ ఆదివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ , కార్పొరేటర్ లు , మున్సిపల్ సిబ్బంది మేయర్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ కోలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ మీద మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని మాట్లాడుతూ తనకు మేయర్ గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి పై నమ్మకంతో ప్రప్రధమంగా కరీంనగర్లో నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో నగరపాలక సంస్థలోని 66 డివిజన్ల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు , పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా , మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడానికి అందరికి సహకారంతో ముందు కొనసాగుతామని చెప్పారు.





## చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త: పిబ్రవరీ 22**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,



## ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నీలగిరి వార్త: పిబ్రవరి 22**

ఎన్సిపీ ఎన్ వై సి ఎండిపి మహాకూటమి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రధానంగా డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి జాతీయ కమిటీలో స్థానం కల్పిస్తూ ఒరిస్సా స్టేట్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇన్చార్జులుగా నియమించినందుకు తెలంగాణ ప్రజలు డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి ఘన సన్మానం ఏర్పాటు చేశారు అదే క్రమంలో తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్సిపి పార్టీ బలోపేతమైన చోట్ల లో అజిత్ దాదా పవర్ విగ్రహావిష్కరణలు జరపాలని ధీరజ్ శర్మ నేతృత్వంలో రానున్న రోజుల్లో ఎన్సిపీ ఎన్ వై సి పార్టీలో మెరుగైన పాత్ర పోషించే విధంగా చూసుకోవాలని డాక్టర్ మద్దిశెట్టి సామెల్ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైబాద్ జిల్లా ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనగాం జిల్లా రంగారెడ్డి జిల్లా ఆరు జిల్లాల నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాజుల పాటి ఐలయ్య పునకా రాందాస్ ఉంకే వెంకన్న కిన్నెర రామకృష్ణ సూర్య సీతారాములు ఈసం నాగలక్ష్మి బానోత్ జ్యోతి పుట్ట బంతి హరిబాబు ఈదుల రవి ధనసరి సారమ్మ ఓరుగంటి రమేష్ కుంజ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు






## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ

**నీలగిరి వార్త: జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**


సిరిసిల్ల లో బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వారు మాట్లాడుతూ కామారెడ్డి ఏమ్మెల్యే ఇంటి పైకి దాడికి నిరసనగా సిరిసిల్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబెడ్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కామారెడ్డి ఎమ్మెల్యే ను పరామర్శించడానికి రాష్ట్ర అధ్యక్షులు వెళు వుంటే వారిని కూడా గృహ నిర్భంధం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటారు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అనగదొక్కుతున్నారు ఇది ప్రజపాలన కాదు గద్దల పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద బీజేపీ పార్టీ పోరాటం ఇలాగే కొనసాగుతది ప్రజల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం ప్రజా సమస్య లపై బీజేపీ ఎల్లవేళలా కొట్లాడుతనే ఉంటుంది అని బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాత్,బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, నరసయ్య, కనకయ్య, చొప్పదండి శ్రీనివాస్, దేవరాజ్, వెంకటేష్, కోడం రవి, అంకారపు రాజు, తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చేతులు నాగేశ్వరావు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త: పిబ్రవరీ 22**

ఖమ్మం నగరం 14వ డివిజన్ మధుర నగర్ పొదిలగిరి సత్యవతి కుమారుడు ప్రవీణ్ అనూష పెల్లి వేడుకల్లో మామిల్లగూడెం ఉష హరిఫంక్షన్ హాల్ లో ఆదివారం మ్యారేజ్ జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరరావు పొదిలభూపతి పొదిల బిక్షం బొల్లు సైదులు వాగదాన్ని రఘు తోట లింగయ్య తదితరులు ఆశీర్వదించారు



## ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురం నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త: పిబ్రవరీ 22**

ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి.సన్మానించారు.ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా ఈరోజు సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాధం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్.,దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు,మద్ది నాగేశ్వరరావు,పరమేష్,మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కోదాటి గిరి అధ్యక్షులు ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్





## నూతన, డి ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

**నీలగిరి వార్త: ఫిబ్రవరి 22,పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, డి ఎస్పీ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకన్న బాబును శనివారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు.



## సీనియర్ హమాలి మేస్త్రీ సామకూరి శంకరయ్య మృతి బాధాకరం

- సామకూరి శంకరయ్య కు నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ

**నీలగిరి వార్త: ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి..**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ హమాలి మేస్త్రి.....మండలంలో ఉన్న హమాలి కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతోమందికి ఉపాధి కల్పించి మేస్త్రిలుగా తీర్చిదిద్దిన సామకూరి శంకరయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధాకరమని...సిపిఐ, ఏఐటీయూసీ నాయకులులి అన్నారు... ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి సామకూరి శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సర్వకృష్ణ,దేవారపు దేవేంద్ర,దేవల్ల సంతత,వేపూరి వెంకన్న,కోడి వెంకన్న,మహిపతి, ఏఐటీయుసీ తులసి,ఆనంద రావు, ఆకుల అందయ, తోట మల్లయ్య, జంలాల రామము, గలతోచి సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.



# చైర్ పర్సన్ కౌన్సిలర్లను సన్మానించిన గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ నూతన చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ శనివారం దేవాలయ ఆభరణంలో ఘనంగా శాలువాతో సన్మానించి ప్రసాదాలను అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అలంపల్లి నరసింహ ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ లు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడం కోసం గెలిచిన ప్రతి ఒక్కరూ ఆయా అవార్డులలో ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్నాళ్లు పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దేవరకొండ పట్టణ ప్రజలందరిపై ఉండాలని తమకు అవకాశం కల్పించిన ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జువేరా తబుసం నజీర్ అహ్మద్, గుండాల పద్మ, అంజయ్య, పొట్ట మురళి, శ్రీలత రాజేష్ అంకురి, రైస్ మొహమ్మద్, నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్, ఎండి. యునుస్, హనుమంతు సాయి చంద్ర గౌడ్ , అజయ్ చంద్ర కేతావత్, చంద్రకళ ముత్యాల, మాధవి సత్యనారాయణ గుద్దేటి, నవీద్ షేక్, అంకాలమ్మ యాదయ్య, భవాని జానయ్య పులిజాల, సావిత్రి మురళి గాజుల రూప్ల కేతావత్, మధు పొట్ట,



అంజిగౌడ్ వీరమోని, శ్రీధర్ గౌడ్ తాళ్ల, కమిటీ సభ్యులు లయన్ సముద్రాల ధనంజయ, వాస నారాయణ, బండారు కొండయ్య, దొడ్డి సుధాకర్, ఇమ్మడి భద్రయ్య, పానుగంటి మల్లయ్య ,నీల పాండరయ్య, కర్నాటి పురుషోత్తం తాడిశెట్టి గిరిధర్, అనబోలు శ్రీనివాస్ రెడ్డి ,రామా చారి, నీల బుచ్చయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కట్టవారిగూడెం భజన బృందం కు కన్సోలేషన్ బహుమతి

**నీలగిరి వార్త గరిడేపల్లి.**

మండల పరిధిలోని శ్రీ అరవింద మాత 54వ వార్షికోత్సవం సందర్భంగా గడ్డిపల్లిలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి భజన పోటీలలో కట్టవారిగూడెం శ్రీ సీతారామాంజనేయ భజన బృందంకు కన్సోలేషన్ బహుమతి అందజేయడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రామాలయంలో బృందం సభ్యులను మరి యు. గురువులు పెద్దలు కర్నాటి నాగేశ్వరరావు .కీతా సత్యనారాయణ గూడెపు వీరబాబు లను ఘనంగా సన్మానించి సత్కరించిన గ్రామ సర్పంచ్ శ్రీ కీతా వెంకటేశ్వర్లు. హుజూర్ నగర్ శ్రీ అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచి మంచి కొండయ్య ప్రధాన గాయకులు చప్పిడి బిక్షం కన్వీనర్ ఆకుల రాము రజిని ఈ కార్యక్రమం లో అనేకమంది భక్తులు కళాకారులు కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి - మణికొండ వెంకటేశ్వరరావు

## - ఎలిమినేటి రమేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం

**నీలగిరి వార్త సూర్యాపేట:-**

మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 15వ వార్డు అక్షర స్కూల్లో ఎలిమినేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి వచ్చిన నూతన కౌన్సిలర్ల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ల కు బాధ్యత పెరిగిందని అన్నారు. 5 సంవత్సరాలు వార్డును అభివృద్ధి చేస్తే తర్వాత మళ్లీ వార్డు ప్రజలు మిమ్మల్ని గెలిపించుకుంటారని అన్నారు. వార్డులో ఎవరైనా మున్నూరు కాపు కులానికి చెందిన వాళ్లు సహాయానికి వస్తే మన వంతుగా సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు వాళ్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ కు తెలిపితే మా దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండూరు వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గడేకర్ల



సత్యనారాయణ, మున్నూరు కాపు మహాసభ టౌన్ అధ్యక్షుడు డేగల రమేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చెంచల మణిలత శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, చిట్టిపోలు రమేష్, గాలి సాయి, మదంశెట్టి వీరన్న, శ్రీనివాస్ నాయుడు, నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జిప్స్ అనాథ ఆశ్రమంలో అన్నదానం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

ఆహా వంటలు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు నాగమణి లక్ష్మి అరుణ ముత్యాల గ్రామం వారిచే జిప్స అనాధాశ్రమలోని పిల్లలకు సామాజిక కార్యకర్త ఆకుల రాము ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆశ్రమంలోని పిల్లలకు సబ్బులు షాంపూలు టూత్ పేస్టులు బ్రష్ కలిసి ఉన్న గిఫ్ట్ యాప్పర్ హిమబిందు పావని శ్రీలక్ష్మి శైలజ సుజాత ల ఆర్థిక సౌజన్యంతో అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ధన్పాల్ చిన్ని అంగన్వాడి టీచర్ ఆకుల రజిని తదితరులు పాల్గొన్నారు.



# రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల బేబీని బలి తీసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## - మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ ... నాగర్ కర్నూల్ జిల్లా మండలం కుమ్మెర శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవంలో రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి, తుకారం రెడ్డి, సతీష్ రెడ్డి, కన్నిరెడ్డి లపై కేసు నమోదు చేసి వారికి కఠినంగా శిక్షించాలని హుజూర్ నగర్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిలికేశ్వరం చంద్రకళ రజక కుటుంబం శ్రీమల్లికార్జున స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించగా వారిపై బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతికిరాతకంగా క్రూరంగా కొట్టి చిన్నారిని కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను ఎందుకు పోలీసులు కేసు నమోదు చేయడం లేదని, బాధితులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లగా పోలీసులు బాధితులనే బెదిరించి, పైగా బాధితుల మీదనే కేసులు బనాయించి, బాధితుల ఫిర్యాదును తీసుకోకుండా వెనక్కు పంపించిన పోలీసులు న్యాయం చేయకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని



సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గూడెపు నాగలింగం దుగ్గి వర్మ రేపాకుల కోటయ్య గూడెపు నవీన్ ఉల్లెందుల వెంకటేశ్వర్లు, వడ్లానపు సత్యనారాయణ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 2012- 13 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 13 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తమ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు సిద్ధార్థ హైస్కూల్ పునాది వేసిందన్నారు. అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు, నాటి ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, సైదులు, రమేష్, సుజాత, కాంతారావు, లింగయ్య, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.




# దాడికి నిరసనగా కోదాడలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ ర్యాలీ

## - పసిబిడ్డ మృతికి కారణమైననిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 22**

మునగాల:నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ కోదాడలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా, నాయకులు మాట్లాడుతూ తల్లి, కొడుకు, కోడలిపై దాడి చేసి రెండు నెలల పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐను వెంటనే తొలగించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో రజక సంఘం పట్టణ నాయకులు నాగేశ్వరరావు,ఎల్లయ్య, నాగేందర్, ఆదిలక్ష్మి, నరేష్ లింగయ్య,సతీష్, శ్రీను,శేఖర్ కృష్ణయ్య, యాదగిరి,స్వామి, భూమా శ్రీనివాస్, ఆతుకూరి భాస్కర్, కర్ల శివ,ఏర్పుల శ్రవణ్, కరుణాకర్, బిజెపి నాయకులు పారెల్లి మహేష్, కర్ల ప్రేమానంద్




తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మంచినీరు అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలోని శ్రీశ్రీ భద్రకాళి సమేత స్వామి బ్రహ్మోత్సవాలలో ఈనెల 15 నుండి 22 వరకు భక్తులకు సుమారు 50 వేల మందికి ఉచితంగా మంచినీరును అందించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు మంచినీరును అందించడం జరిగిందని ప్రధాన అర్చకులు సూచన మేరకు అందించామని తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్లకు మిల్ డ్రైవర్స్ యూనియన్ ఘన సన్మానం

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం.....

- కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు,పారా సీతయ్య సత్యవతి"ఘన సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 22**

మునగాల:కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులను ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘమైన మిల్ డ్రైవర్స్ యూనియన్ నేతలు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సత్యవతి,వాడపల్లి రంగమ్మ, పందిబోటి స్వప్న, వెంకటేష్, అల్వాలపురం సర్పంచ్ పోతురాజు సత్యనారాయణలకు యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన కౌన్సిలర్లు ముందుండాలని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ గురు స్వామి, పుల్లయ్య, రమణ, ఉప్పు శ్రీనివాసరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, రంగయ్య, అందే రమేష్, శ్రీపతి రాము,ఉపేందర్, కందికొండ వెంకన్న, బెజవాడ శంకర్, రజని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిత్రపు అన్నపూర్ణమ్మ 'శతాధిక' సంబరాలు

- ఒకే చోట ఐదు తరాల కుటుంబ సభ్యుల సందడి.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 22**

మునగాల:కోదాడపట్టణానికి చెందిన చిత్రపు అన్నపూర్ణమ్మ (105) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు 'శతాధికా సంబరాలు' నిర్వహించారు. నేటికీ ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. అన్నపూర్ణమ్మ తన జీవితకాలంలో ఐదు తరాలను మనుమలు, మునిమనుమలు చూసి ఆశీర్వదించారు. ఆదివారం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆమెకు చెందిన 108 మంది కుటుంబ సభ్యులు ఏకమై ఈ వేడుకను వైభవంగా జరిపారు. వందేళ్ల వృద్ధురాలిని సాక్షాత్తు దైవస్వరూపంగా భావిస్తూ కుటుంబ సభ్యులందరూ ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు చిత్రపు నరసింహారావు, సుశీల, సుదర్శన్ రావు, కృష్ణకుమారి, మోహన్ రావు అనసూర్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# నందిగామ మల్లన్న జాతరలో పాల్గొన్న బి గడిల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు/ నీలగిరి వార్త:**

పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామివారి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ యాదవ్,నందిగామ మాజీ ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం,ఇస్నాపూర్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మోట కృష్ణ ,బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ ,ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డి,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయి

- ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అగ్రకుల పేదలందరూ ఐక్యమత్యంతో ఉండాలి
- నారాయణగూడెం గ్రామంలో జరిగినమాలపల్లెలపై రెడ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 22**

మునగాల:మండలపరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో డిసెంబర్ 15 న మాలల ఇండ్ల పై రెడ్లు విపరీతంగా చేసిన దాడిని ఖండిస్తూ మాలపల్లి లో చేపట్టిన గ్రామసభ కు సభాధ్యక్షత గడ్డం లింగయ్య యాదవ్,వహించినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయి అనడానికి నిదర్శనం, ఆదివారం రాత్రి నారాయణగూడెం గ్రామంలో జరిగిన గ్రామసభకు, హాజరై మాట్లాడుతూ, రెడ్లు, మాలలపై విపరీతంగా చేపట్టిన దాడినే కారణం,నామాట నాస మయం,ఎక్కడ ఉపయోగపడుతుందో గ్రామ ప్రజలకు అక్కడ అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ, నా స్వగ్రామం వరంగల్ శాయంపేటలో మాల బిడ్డపై దాడి జరిగితే దాన్ని తీవ్రంగా ఎదుర్కొని ఆ బిడ్డకు న్యాయం చేయడం జరిగినది, ప్రతి దాని ప్రతిఫలంగా జైలుకు పోవడం జరిగినది, దానితోపాటు కారంచేడు, చుండూరు, మొన్నటికి మొన్న మరియమ్మ మాల బిడ్డలపై జరిగిన దాడిలను తీవ్రంగా ఖండించి వారికి న్యాయం చేసిన దాంట్లో ఎమ్మార్పీఎస్ కీలకపాత్ర పోషించిందని తెలియజేశారు అదేవిధంగా కర్ల రాజేష్ పోలీసుల చేత చిత్రహింసల గురై చని పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దోషులను శిక్షించాలని గత నాలుగు నెలల నుండి పోరాటం చేస్తున్నాం, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రకుల పేదలు మనమంతా ఐక్యంగా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మెస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ,బీ.సీ.నాయకులు గడ్డం





లింగయ్య యాదవ్, మంగయ్య మాల, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మిట్టగనుపుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి వాళ్ల అరాచకాలకు నిదర్శనం..

రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్ నీలగిరివార్త:**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ శ్రేణుల అరాచకానికి నిదర్శనమని, కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని , రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల దాడులు దౌర్జన్యాలు , అరాచకాలు సర్వసాధారణమైపోయాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి అన్నారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖ అట్టి పెట్టుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేని దారుణ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.శాంతి భద్రతలను పరిరక్షించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల రౌడీయిజం రాష్ట్రంలో పెరిగిపోయిందన్నారు. నిత్యం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు , దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడులు దౌర్జన్యాల సంస్కృతులను పెంచి ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్





నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజుకార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బండ రమణ రెడ్డిసోమిడీ వేణు ప్రసాద్,బండారి వేణు,సొగాల కొమురయ్య,నాంపల్లి శ్రీనివాస్ తాటి ప్రభావతిఎన్నం ప్రకాష్ .కోడూరి చంద్ర బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,లోకేష్ నాయకులు వుగెలే సుధాకర్,దాసరి రమణ రెడ్డి తణుకు సాయి ,కుంట తిరుపతిజాడి బల్ రెడ్డి,అడిచేర్ల రాజుఉప్పర్పెల్లి శ్రీను, లడ్డూ ముందాడ తదితరులు పాల్గొన్నారు

# పెద్ద తూప్రా తండాలో ఇందిరమ్మ గృహప్రవేశానికి విచ్చేసిన ప్రకాష్ గౌడ్

మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక ఆధ్వర్యంలో కార్యక్రమం

**శంషాబాద్. ఫిబ్రవరి 22. నీలగిరివార్త:**

ఇల్లు లేని పేద ప్రజలందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. పెద్ద తూప్రా తండా గ్రామపంచాయతీ పరిధిలో గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఆదివారం నిర్వహించారు. లబ్ధిదారుడు కేతావత్ శోభ- శీను దంపతులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరి అయిన ఇంటి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రరెడ్డి హాజరయ్యారు. ప్రకాష్ గౌడ్






నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసిన అనంతరం లబ్ధిదారులైన శోభ శ్రీనివాస్ నాయక్ లకు నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాత్విక నాయక్. పాండు నాయక్. ముడవత్ ఈర్య. నానావత్ లక్ష్మణ్ . పంచాయతీ సభ్యులు కేతావత్ సాలి గణేష్ నాయక్. వర్త్య శైలజ రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి ఉద్యమకారులకు తామరపత్రం, 250 గజాల స్థలం కేటాయించాలి

- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహా లో పెన్షన్ రూ.25 వేల ను చెల్లించాలని ఉద్యమకారుల జీవిసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం లోని కొత్త కొత్తూరు లో ఆదివారం ఉద్యమకారుల జేఏసీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు... తెలంగాణ రాష్ట్ర సాధన కోసల అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రం ను అందించాలని కోరాడు. ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెద రించారు.ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 250 గజాల స్థలం. ఇంటి నిర్మాణం, ఉచిత రైలు, బస్సు, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కు



ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కాకామాను మల్లిబార్జుర్రావు, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, జీ.ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కవి గా వీరబాబు కు ఘన సన్మానం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ఘన సన్మానం పొందారు. ప్రపంచ తెలుగు కవుల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో నిర్వహించిన సదస్సులో తన ప్రతిభను కనపరిచారు. దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ తెలుగు: సాహిత్య అకాడమీ, సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ. విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరబాబు మాట్లాడారు... తనకు ఎన్నో అవార్డులు సన్మానాలు జరిగినప్పటికీ, వెంకయ్య నాయుడు తన్ను సాహిత్యం ను మెచ్చుకుని భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.




# రాత్రి వేళ వాటర్ ట్యాంక్ వద్ద ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగర పరిధిలో గవిచర్ల క్రాస్ రోడ్ (శంభునిపేట) వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఆదివారం రాత్రి సుమారు వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ట్యాంక్ వద్ద నీటి నిల్వ స్థితి, పంపింగ్ విధానం, సరఫరా సమయ పట్టిక తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నగరంలోని పలు కాలనీలకు సరఫరా అవుతున్న తాగునీటి పరిమాణం, ఒత్తిడి (ప్రెజర్), పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై సమగ్రంగా విచారణ చేశారు.ఖిలా వరంగల్ పడమర కోట ప్రాంతంలో నీటి సరఫరా జరగడం లేదని ఫిర్యాదులు వచ్చిన మేరకు మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రతి కాలనీకి సమయానికి తగిన మోతాదులో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలు, మోటార్ సామర్థ్యం, విద్యుత్ సరఫరా సమన్వయం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రజలకు తాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్న మేయర్, వ్యవస్థ పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.



నగరంలో ఎక్కడైనా నీటి సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ తనిఖీలో డీఈ ముజమ్మిల్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 15 నిరుపేద కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తి హాజరయ్యారు. సహాయ గుణంతో సేవా భావంతో ప్రతి ఒక్క వ్యక్తి ముందుకు వెళ్లాలని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యా సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, సిద్దెల గురునాథం, అపరమేధావి అభిమానుల రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వర్లు, బొడ్డు ఉష, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన

- శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం ఉదయం 12.15 నిమిషములకు వరంగల్ నగరంలోని శంభుని పెట్ ధూపకుంట రోడ్డు నందీశ్వర కళ్యాణ వేదిక ఫంక్షన్ హాల్ యందు రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు మండల భూపాల్ ఏకైక కుమార్తె చిరంజీవి భవజ్ఞ నూతన ఫల పుష్ప అలంకరణ మహోత్సవం ఏకైక కుమారుడు చిరంజీవి మితిలేష్ ల నూతన పట్టు వస్త్ర ధోవతి అలంకరణ మహోత్సవమునకు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు, చెన్నూరి నటరాజ్ అదేవిధంగా మట్టేవాడ వాస్తవ్యులు హరిదాస్యం సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిరంజీవి భవజ్ఞను చిరంజీవి మితిలేష్ లకు మన గోవిందరాజస్వామి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఉన్నత చదువులు ప్రసాదించాలని భావి జీవితంలో వీరు అన్ని రంగాలలో అత్యుత్తముగా రాణించాలని మనస్ఫూర్తిగా వారికి ఆశీర్వాదము అందించడం జరిగినది తరువాత రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు మండల భూపాల్ ని వారి సహధర్మచారిని సౌభాగ్యవతి శ్రీ భార్గవి గని అభినందించడం జరిగినది.



# కట్టెకోలను సత్కరించిన ప్రపంచ కవుల మహాసభ

- ప్రముఖ కవులు సాహితీవేత్తల అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 22:**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్రం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలను నిర్వహించారు. ఏపీ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళారత్న పొట్లూరి హరికృష్ణ నేతృత్వంలో నిర్వహించిన ఈ సభలకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరై తన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరిస్తూ కవులు సమాజానికి దశాదిశా నిర్దేశించే విధంగా కవిత్వాన్ని వెలువరించాలని సూచించారు. అనంతరం కవులను కవయిత్రులను ఘనంగా సత్కరించారు. కట్టెకోల చిన నరసయ్యకు శాలువా కప్పి మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించారు. పొట్లూరి హరికృష్ణ పలువురు సాహితీవేత్తలు నరసయ్యను అభినందించారు.




# రేపటి నుండి శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బట్టలు బజార్ శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దివి 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 ఆదివారం వరకు బ్రహ్మోత్సవములు శ్రీ వారి ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగ నున్నవి.భక్త జనులు అందరూ సకుటుంబంగా ప్రతి రోజు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించ గలరు.ముఖ్యముగా తమతో విన్నవించుట ఏమనగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరుగు స్వామి వారి మూల మంత్ర హవనం లో పాల్గొన గలరు హవనం వలన ఆర్థిక ఇబ్బందులు, శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయి. 25-02-2026 బుధవారం రోజున సాయంత్రం శేష వాహన సేవలో మేల్కోట పీఠ శ్రీ శ్రీ శ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామివారు విచ్చేసి మంగళాశాసనాలు అనుగ్రహించెదరు. 26-02-2026 గురువారం శ్రీ సుదర్శన నారసింహ హోమం (ఇష్టి) లో మరియు దివి 27-02-2026 శుక్రవారం జరుగు స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం,శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన గలరు.దివి 28-02-2026 శనివారం రోజున జరుగు శ్రీ మహాలక్ష్మీ హోమం, అమ్మవారి కి సారె మరియు రథోత్సవంలో పాల్గొనగలరు.దివి 01-03-2026 ఆదివారం రోజున ఉదయం చక్రస్నానం, మహా పూర్ణాహుతి అనంతరం సాయంత్రం స్వామి వారికి విశేషం.

# జై శ్రీమన్నారాయణ

జై శ్రీమన్నారాయణ ,

భక్త జనులకు నమస్కారం. మన శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దివి 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 ఆదివారం వరకు బ్రహ్మోత్సవములు శ్రీ వారి ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగ నున్నవి.భక్త జనులు అందరూ సకుటుంబంగా ప్రతి రోజు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించ గలరు.

ముఖ్యముగా తమతో విన్నవించుట ఏమనగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరుగు స్వామి వారి మూల మంత్ర హవనం లో పాల్గొన గలరు హవనం వలన ఆర్థిక ఇబ్బందులు, శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయి. 25-02-2026 బుధవారం రోజున సాయంత్రం శేష వాహన సేవలో మేల్కోట పీఠ శ్రీ శ్రీ శ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామివారు విచ్చేసి మంగళాశాసనాలు అనుగ్రహించెదరు.26-02-2026 గురువారం శ్రీ సుదర్శన నారసింహ హోమం (ఇష్టి) లో మరియు దివి 27-02-2026 శుక్రవారం జరుగు స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం,శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన గలరు.దివి 28-02-2026 శనివారం రోజున జరుగు శ్రీ మహాలక్ష్మీ హోమం, అమ్మవారి కి సారె మరియు రథోత్సవంలో పాల్గొనగలరు. దివి 01-03-2026 ఆదివారం రోజున ఉదయం చక్రస్నానం, మహా పూర్ణాహుతి అనంతరం సాయంత్రం స్వామి వారికి విశేషం.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## నూతన కల్యాణ మండపం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న గాదె

- ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సామాన్యులందరికి అందుబాటులో

- ప్రముఖ సంఘ సంస్కర్త గాదె మాధవ రెడ్డి

**నీలగిరి వార్త ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు,స్వాతి హాస్పిటల్ అధినేత డాక్టర్. పిన్నింటి రాజశేఖర్ తమ్ముడు పిన్నింటి బాలాజీ – సత్యవతి ఎస్ వీ కే కన్వెన్షన్ కల్యాణ మండపం ప్రారంభోత్సవం లక్ష్మి నగరం లో జరిగింది...ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ నివాసి,భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు ,లయన్స్ గాదె మాధవరెడ్డి .. అనంతరం వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో సామాన్య ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపాన్ని నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు డాక్టర్ రాజశేఖర్, కమల, తాళ్లపూడి రాము, జక్కం ప్రసాద్, రామలింగేశ్వరరావు, ఓంకారం ఫ్రూట్స్ రత్నం, కంటా కృష్ణ, నరసింహ చారీ, విమల్ వాచ్ భరత్, మిత్రులు, లయన్స్ క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.



## ఓణిల అలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, విప్ రేగా కాంతారావు

**నీలగిరి వార్త ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ కి చెందిన మడిపల్లి వెంకటేశ్వర్లుబిరమాదేవి దంపతుల కుమార్తె వైష్ణవి పుష్పలంకరణ వేడుకకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు & పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చుంచు రామ్మూర్తి, మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, మురికిపూడి అశోక్, మడిపల్లి వెంకటేశ్వర్లు, రమణయ్య, శెట్టిపల్లి శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే పాయం ను కలిసిన సర్పంచ్ తెల్లం నాగమణి, ఆలయ అర్చకులు

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం

**నీలగిరి వార్త ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,సంద్రల బోడు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి ఉపసర్పంచ్ కొంద్రు విజయకుమారి అలాగే పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి కారం రామారావు కొంద్రు రామారావు తెల్లం వీరభద్రం అలాగే పార్టీ కమిటీ చైర్మన్ కోంద్రు నాగేశ్వరావు సభ్యులు కుంజా వెంకటమ్మ ఊకె నాగరాజు తెల్లం నాగరాజుబండ్ల సిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకులు తెల్లం నాగరాజు మన శాసనసభ్యులు అయినా శ్రీ పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సంక్షేమ పథకాలు అభివృద్ధిలో భాగంగా మన గ్రామ పంచాయతీకి వాటర్ ట్యాంక్, సిసి రోడ్ల నిర్మాణం, కరెంటు స్తంభాల ఏర్పాటు, మరియు అదనపు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు దిశగా శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల శ్రీ పాయం వెంకటేశ్వర్లు మన గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం మీ అందరికీ కూడా తెలిసిన విషయమే.



# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి!

వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం

కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త పిబ్రవరి 22**





ఏదులాపురం : "ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?

"263 ఎకరాల భూదాహం.. నాడు నయీంతో కబ్జాలు, నేడు డిగ్రీ కాలేజీపై కన్ను.

నిలదీస్తే దాడులు.. ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు.. ఇదా ఇందిరమ్మ రాజ్యం?

"నాడు దొంగ సారా.. నేడు భూకబ్జాలు.

షబ్బీర్ అలీ చీకటి చరిత్రను ఎండగట్టిన బీజేపీ"

కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ.

**ఖమ్మం, బ్యూరో నీలగిరి వార్త ఫిబ్రవరి 23.**



కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.

**చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?**

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది.**

అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు.నయీం గ్యాంగ్‌తో కబ్జాలు.. మున్సిపల్ పదవుల అమ్మకాలు.గతంలో కేఆర్ రాజారెడ్డి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు. ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష.కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.


## మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళి నివారించాలి...

- ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలి...

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**నీలగిరి వార్త ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి , లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, దీనికి తోడు రోడ్డు డ్యామేజ్ అయిన దగ్గర బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు.

# 27 న హైదరాబాద్లో ఇంటలెక్చువల్ ఫోరం బీసీ హక్కులకై నిర్వహిస్తున్న "ఆక్రందన దీక్ష"కు బీసీ సాధికారిత సంఘం మద్దతు

- స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వమంటే కేంద్రం,కోర్టులు అడ్డంటారు!
- మంత్రి, ఎమ్మెల్సీ,రాజ్యసభ, నామినేటెడ్లో, బడ్జెట్లో, ప్రభుత్వంకు అధికారం ఉన్నందున బీసీలకు వాటా-కోటా ఇవ్వాలి!
-కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం
-పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు రాజకీయంగా విద్య, ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామని కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ చేయడం జరిగిందని,అలాగే రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం ప్రతి ఏడు రూ !! 20,000 కోట్ల నిధులు చొప్పున 5 సంవత్సరాలకు లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పిన మాటను ప్రభుత్వం నిలుపుకోలేక పోతుందని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్నారు స్థానిక ఎన్నికలు జరపకుంటే కేంద్రం నుండి రావాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ!!3,000 కోట్ల నిధులు ఆగిపోవునన్న కుంటి సాకు చూపి పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ లకు బీసీ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కొండ దేవయ్య పటేల్ పొలాస నరేందర్ అన్నారు చట్టబద్ధంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించుటకు కోర్టులు,కేంద్రం అనుమతించడం లేదని పదే పదే ప్రభుత్వం లో ఉన్న పెద్దలు అంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికే అధికారమున్న ప్రభుత్వ పరిధిలోని మంత్రి,ఎమ్మెల్సీ రాజ్యసభ నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు జనాభా దామాషా ప్రకారం బీసీలకు పదవులు ఇవ్వడం లేదెందుకు, బడ్జెట్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ సంక్షేమం కొరకు చట్టబద్ధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేయడం లేదెందుకని ఎవరు అడ్డు పడుతున్నారని, కొండ దేవయ్య, పొలాస నరేందర్ అన్నారు.బీసీల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఎంత చిత్త శుద్ధి వున్నదో అర్థం అవుతుందని ఇక బీసీ ఉద్యమం తప్పదని, ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడడం ఖాయమని దేవయ్య, నరేందర్ లు అన్నారు. ఈ నెల 27 న హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ హక్కులపై" ఆక్రందన దీక్ష "పేరిట బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న దీక్షకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు తెలిపారు.



# చందుర్తి లో వైభవంగా మల్లన్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇచ్చట చందుర్తి సర్పంచ్ పులి సత్యం మండల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు మండల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ లు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

## - జిల్లా పాలనాధికారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి..

చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకం...జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..ఎస్ ఆర్ ఎస్ న్యూస్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి..పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరెండెంట్లు,శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు ఒత్తిడిలేకుండ పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు.ప్రశ్నపత్రాల భద్రత, సమయపాలన,పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసికంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి విజ్ఞప్తి చేశారు.జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ,అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వ హించడం జరుగుతుందని,ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు.ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను పరీక్షా కేంద్రాల్లో నియమించి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని,పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని,ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.గతం లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండజాగ్రత్ర వహించాలని,విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,అసిస్టెంట్ కమిషనర్ బలరాం,డీసీఈబీ సెక్రటరీ ఎన్.లింగం, సంబంధిత శాఖల అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# విద్వేషం చిమ్మితే కటకటాలే..సోషల్ మీడియాపై 'పోలీస్ డేగకన్ను' జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్ రిమాండ్కు తరలింపు,పట్టణంలో పరిస్థితి ప్రశాంతం..శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యం - మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవువిద్వేషం చిమ్మితే కటకటాలే: సోషల్ మీడియాపై ' పోలీస్ డేగకన్ను'!లిజిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్ నిన్న రిలియన్స్ మార్ట్ వద్ద జరిగిన సంఘటనతో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడిన ఘటనపై ఇప్పటికే కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిలో 12 మందిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచాం,పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ స్పష్టం చేశారు.ఒక చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని కొందరు గుంపులుగా ఏర్పడి,శాంతియుతంగా ఉన్న పట్టణంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, గుంపులలో కొందరు రాళ్లు విసరడం వలన గాయాలు సంభవించాయని ఎస్పీ చెప్పారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరైనా మతవిద్వేషాలను ప్రేరేపించేలా లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, విద్వేషాలను ప్రేరేపించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తేల్చి చెప్పారు.బాన్సువాడ పట్టణంలో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్బుక్, ఎక్స్ లో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ఆడియోలు, వీడియోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం,అలాగే వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులను బాధ్యులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ప్రజలు అసత్య ప్రచారాలు,వదంతులు వ్యాప్తి చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి కామెంట్స్ ఖాదీ అంటే కలెక్షన్లు కాదు సర్వీస్ అనే దిశగా నేను పని చేస్తున్న.నేను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జీ మంత్రిని తీసుకువచ్చి షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు.గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో నేను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజక వర్గానికి నవాబులాగ షబ్బీర్ అలీ చెలా యిస్తున్నారు.ఎదుటి వాళ్ళు బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారింది. ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాల కిరాయిలు వస్తున్నాయి. కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు.నేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదు.

గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా,ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగింది.ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదు.ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో నేను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్ ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు ఈ షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి.నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా.వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మీరు అసలైన నాయకులైతే ఆ రోజు వచ్చి నా తప్పు నిరూపించి నాయకులు అనిపించుకోండి.

మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదు. .కార్యకర్తలను ఎవరిని రావొద్దంటేనే ఇలా ఉంది.కార్యకర్తలు అందరిని రమ్మని పిలుపునిస్తే ఏ స్థాయిలో ఉంటుందో తెలుసా..రేపటి నుంచి గ్రామాలలో తిరుగుతా ఎవరొస్తారు రండి,ఎవరు అడ్డుకుంటారో అడ్డుకోండి..నాతో వచ్చేవారు వస్తారు..నేను ఏ తప్పు చేయలేదు..మున్సిపాలిటీలో తప్పు జరగకుండా చూస్తానని చెప్పాను అంతే.. కాంగ్రెస్ టిఆర్ఎస్ కలిసి మున్సిపాలిటీ కైవసం చేసుకున్నాయి.తప్పు జరగకుండా చూస్తానన్నందుకే అక్కస్సుతో నాపై ఈరోజు దాడికి దిగారూ అని అన్నారు.



# స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలని ఆహ్వానించిన గ్రామ పెద్దలు

**గంపలగూడెం, నీలగిరి వార్త:**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, , నెమలి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవాలయము నందు28-2-2026 తేదీ నుండి5 -3-2026 జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా , కళ్యాణాన్ని తిలకించవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గద్దె అనురాధ ను నెమలి ఆలయ అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చినబాబు, సిబ్బంది వెంకటాద్రి తదితరులు ఆహ్వానించారు.



# హిందూ ముస్లిం భాయి భాయి మనమందరం ఒకటే అంటూ

## ముస్లిం గురుకుల పాఠశాల ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన యువ నాయకుడు బోడెపుడి రాజా

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్తా ప్రతినిధి**



ఖమ్మం నగరంలోని బాలుర గురుకుల పాఠశాలలో 250 మంది మైనార్టీ పిల్లలు చదువుతున్నారు.. తనవంతుగా ఆదివారం ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు ఇఫ్తార్ తర్వాత మైనార్టీ సోదరులతో కలిసి నమాజ్ చదివారు.బిజెపి చేస్తున్న మత విద్వేషాలను, రెచ్చగొడుతున్న తీరును బోడెపుడి రాజా తిప్పి కొట్టారు తెలంగాణలో బిజెపికి స్థానం లేదని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ఇలాంటి మతవిద్వేషాల రెచ్చగొట్టే పార్టీలను దగ్గర తీసుకోరని హితువు పలికారు....

ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకులు అజీమ్, జావీద్,ఆధ్వర్యంలో జరిగింది సోహెల్, ఆమన్,జహీర్, బాబు,వంశీ, శంషుద్దీన్, గౌస్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# క్యూ సెట్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించిన చైర్పర్సన్ దేవర సమతారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, శైలజా ఆగిరెడ్డి

**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల**

**నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 22**





చేవెళ్ల యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పట్టనకేంద్రంలో ఆలూరు గ్రామానికి చెందిన జె. శ్రీధర్ ఏర్పాటు చేసిన "క్యూ సెట్ " కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ అకాడమీని 15వ వార్డు కౌన్సిలర్ శైలజా ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, ప్రొప్రైటర్ శ్రీధర్ లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆదివారం ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డిజిటల్ యుగంలో కంప్యూటర్ వాడకం సర్వసాధారణం అయిపోయిందని, కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని విద్యార్థులు, నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ విధిగా తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. వేసవికాలంలో దాదాపు అన్నిపాఠశాలలు, కళాశాలలు హాలిడేస్ ప్రకటిస్తాయనే విషయం మనందరికీ తెలిసిందేనని, చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యవసాయం మార్కెట్ ఎదురుగ చంద్రారెడ్డి నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన ""క్యూ సెట్ ""ఇన్స్టిట్యూట్ లో విద్యార్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, ఈ క్యూ సెట్ ఇన్స్టిట్యూట్లో చేరి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని స్కిల్స్ ను పెంపొందించుకోవాలని అన్నారు. ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, జే.శ్రీధర్, డైరెక్టర్లు జి. శ్రీనివాస్, కే. శేషుకుమార్ లు మాట్లాడుతూ.. చేవెళ్ల పట్టణంలోని క్యూ సెట్ కంప్యూటర్ అకాడమీలో.. అతి తక్కువ ఫీజుతో ఎం ఎస్ ఆఫీస్, డి. సి. ఏ.,సి. లాంగ్వేజ్,ఫోటో షాప్, టాలీ, డి. టి. పి. వంటి డిజిటల్ మార్కెటింగ్ కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్వాహకులు శ్రీధర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతి, యువకులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ వచ్చేసి చేవెళ్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా చంద్రారెడ్డి నగర్ కాలనీలో క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 9:00 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇన్స్టిట్యూట్ ఓపెన్ చేసి ఉంటుందని,కంప్యూటర్ శిక్షణనే కాకుండా కెరీర్ గైడెన్స్ నుకూడా అదనంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంత నిరుపేద విద్యార్థులు యువతి యువకులు నిరుద్యోగులు కంప్యూటర్ పై నాలెడ్జ్ లేకపోవడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. మీ మీ క్వాలిఫికేషన్ ను బట్టి కోర్సులను నిర్ణయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కోర్సును నేర్చుకునేందుకు కనీసం రెండు నెలల నుంచి మూడు నెలల సమయం తప్పక పడుతుందని, శిక్షణ సమయంలో సమయపాలన పాటిస్తూ.. కంప్యూటర్ శిక్షణకు సహకరించడం ద్వారా నాణ్యమైన కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు ఆస్కారం ఉంటుందని, క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు శ్రీధర్, శ్రీనివాస్, శేషుకుమార్, ఆలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరి వెంకటేష్, తదితరులుపాల్గొన్నారు.

# పలు దేవాలయాలను దర్శించుకున్న నూతన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, నీలగిరి వార్తా ప్రతినిధి**

కర్నూలు జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఉన్న దేవాలయాలను నూతన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దర్శించుకున్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ మొహమ్మద్ ముంతాజ్ అలీ , కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణు, కొలుగూరి సురేష్, మంద రాధ, దురపాటి చందన, చింతల శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజా నాయకులు, భక్తులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో బాధ్యతలు స్వీకరించిన తరువాత పట్టణంలో ఉన్న దేవాలయాలను దర్శించుకోవడం ఆనందంగా ఉందని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతమందిర్ ఆలయ కమిటీ సభ్యులు.స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు

**కమలాపూర్: ఫిబ్రవరి 22, నీలగిరి వార్తా ప్రతినిధి**

ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గం, కమలాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ హాజరై, గృహప్రవేశం చేసుకుంటున్నా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను శాలువాతో సత్కరించి అభినందించనైనది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, తర్వాత పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ పేదలకు ఒక ఇల్లు కూడా కట్టించలేదని, నేడు మళ్లీ మన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని తెలుపుతూ, ఈ పేదల కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి, మన నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబుకి రుణపడి ఉండాలని కోరినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.




# భారత విద్యా ప్రదాత మౌలానా ఆజాద్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, నీలగిరి వార్తా ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృతపరిచి నాడు స్వాతంత్ర తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, చీూఖ× కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యూబ్, పాషా, సల్లు బాబా, అశ్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్తా ప్రతినిధి రుద్రంగి**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కళను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఆనంద బాష్పలతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు,ఎర్రం గంగానర్సయ్య,గడ్డం శ్రీనివాస్,తర్రె మనోహర్, కొమిరె శంకర్,తర్రె లింగం,పల్లి గంగాధర్,సుర యాదయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్,దువ్వక గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు..........








# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్తా ప్రతినిధి రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న అనంతరం స్థానిక హనుమాన్ టెంపుల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.హనుమాన్ దీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా అంజన్న మాల ధరించిన స్వాములతో కలిసి అంజన్న స్వామిని దర్శించుకొని ప్రజలందరూ సంతోసంగా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, కొమిరె శంకర్,పాల్గొన్నారు...



# ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 22, నీలగిరి వార్తా ప్రతినిధి**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏమో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# కొవ్వూరు నుంచి హైద్రాబాద్ బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: ప్రజల్లో అత్యంత ఆదరణ పొందిన పథకం ఉచిత బస్ ప్రయాణమని, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు బస్ డిపో నుంచి వయా తాళ్లపూడి, పోలవరం మీదుగా హైదరాబాద్ (బిహెచ్ఈఎల్) కు నూతన బస్ సర్వీస్ ను ఆదివారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకుని నూతన సర్వీస్ ను ప్రారంభించడం జరిగిందని, ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కొవ్వూరులో సాయంత్రం 5.45 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం హైదరాబాద్ చేరుకుంటుందని అన్నారు. కొవ్వూరు బస్ డిపో నుంచి ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు 45 బస్సులు నడుస్తున్నాయని, వచ్చే డిసెంబర్ నాటికి వీటిలో 14 బస్సులు 15 ఏళ్ళ కాలపరిమితి పూర్తి అయ్యి పక్కన పెట్టాల్సి ఉందని అధికారులు చెబుతున్నారన్నారు. ప్రయాణికుల రద్దీ, రాబోవు పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులు కేటాయించేలా సమస్యను సీఎం చంద్రబాబు, సంబంధిత మంత్రి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నూతన బస్సులు కేటాయించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి వై. సత్యనారాయణ మూర్తి, డిపో మేనేజర్ ఎన్. అభిరామ్ నాయక్, కూటమి నాయకులు టీవీ రామారావు, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, సుంకర సత్తిబాబు, నాయుడు వీర్రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ మినిస్ట్రీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరుఐక్యతతోనే హక్కులను సాధించగలమని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీధర్ రాజు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీనివాసపురం నందు మండల పరిషత్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బొడ్డు అమ్మిరాజు వరప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో, రాజమహేంద్రవరం,గొల్లపని సత్యనారాయణ చౌదరి ఏవో కొవ్వూరు మండల పరిషత్, సునీల్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ పిఆర్ఐ సబ్ డివిజన్ కొవ్వూరు వారు పదోన్నతి పొందిన సందర్భంగా వారిని సత్కరించుకున్నారు.ఈ సందర్భంగా జి శ్రీధర్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన పన్నెండవ పిఆర్సి వేతన కమిషన్ ను వెంటనే నియమించాలని, వరకు 30% ఐ ఆర్ మధ్యంతర భృతి, ఇవ్వాలనీ, పెండింగ్లో ఉన్న నాలుగు విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం జిల్లాకార్యదర్శి చుక్క గోపాలకృష్ణ, కోశాధికారి కే ప్రసన్న,ఉపాధ్యక్షులు ఏం ఎన్ వి సతీష్, రాష్ట్ర కౌన్సిలర్ కే యోహాను,కొవ్వూరు యూనిట్ అధ్యక్షులు ఎన్ రవికుమార్, ఉపాధ్యక్షులు ఏ సునీల్ కుమార్, కార్యదర్శులు ప్రతాప్ కుమార్, తదితర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# వైసిపి కమిటీలు నియామకముపై సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ స్వగృహంలో ఆదివారం గ్రామస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకు మరియు కమిటీలు నియామకం కు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో నియోజవర్గంలో అన్ని గ్రామాలు కమిటీలు పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దేవం గ్రామంలో ఓటర్ కార్డ్ డిజిటలైజ్ చేస్తున్నా గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు,ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు నామన వీర వెంకటరావు,వేము రామారావు, పూలపల్లి ప్రకాష్,తిగిరిపల్లి సుబ్బారావు,నాయకుల,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కొవ్వూరు నీలగిరి వార్తాపదినది



రాజమండ్రి - రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో పోలవరం జిల్లా రంపచోడవరం, నియోజవర్గం సిరిగిందలపాడు గ్రామంలో లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయ నందజీ మహారాజ తెలియచేసినారు. ఈవైద్య శిభిరం లో సుమారు 250 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ టెలియచేసినారు ఈ వైద్య శిభిరం లో , ,డా పోతుల రామారావు డాక్టర్ శ్రీనివాస్ రాయుడు , డాక్టర్ దాసరి ఉమా మహేష్ డాక్టర్ ఐ. రాజేశ్ ఖన్నా సుమారు 250 మందికి వైద్య సేవలు. అందించారు. ఈ వైద్య శిభిరం లో పాల్గొన్నరోగులకు 90 మందికి రక్తపరీక్షలు, 12 మందికి థైరాయిడ్ పరీక్షలు , ఇద్దరికి ఇ.సి.జి లు,06 మందికి ఎక్స్ రే, లు , 17 మందికి కి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపినారు రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంది , వైద్యసేవల సమన్వయ కర్త కానుమొను శ్రీనివాస్ ,. శ్రీ తంత్రిరువాహు ఉదయ భాస్కర వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు ,పాల్గొన్నారు.

# అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కలిసిన తోట

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన తోట రామకృష్ణ అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనపర్తి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి కి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందచేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ మరింత బలోపే తమయ్యే దిశగా కృషి చేయాలని రామకృష్ణకు సూర్యనారాయణరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు,తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం పాల్గొన్నారు.



# కొవ్వూరులో పోలీసుల కార్డాన్ సెర్చ్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు పట్టణం, నందమూరు రోడ్ లోని జగనన్న కాలనీ లేఔట్ 3 లో ఆదివారం ఉదయం పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కొవ్వూరు డీఎస్పీ డి. దేవకుమార్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ పి. విశ్వం తన సిబ్బందితో కలిసి ఇంటింటి కి వెళ్ళి తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని ఆరు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ విశ్వం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రధానంగా నేరస్థులను, అనుమానితులను గుర్తించే పనిలో బాగంగా కార్డాన్ సెర్చ్ జరపడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అంతేకాకుండా నివాస ప్రాంతాల్లో అనుమానితులు తిరుగుతున్నట్టు గుర్తిస్తే ఆ సమాచారాన్ని పోలీసులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యె మోషన్ రాజు ను సత్కరిస్తున్న తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన పెద్దేవం గ్రామానికి చెందిన తోట రామకృష్ణ ఆదివారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యె మోషన్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసారు. భీమవరం క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ కొయ్యె మోషన్ రాజు కి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందచేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ మరింత బలోపే తమయ్యే దిశగా కృషి చేయాలని రామకృష్ణకు చైర్మన్ కొయ్యె మోషన్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు,కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం ఉన్నారు.



# ఘనం గా ముగిసిన సౌర యాగం

## - సూర్యనారాయుని కళ్యాణ ఉత్సవం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో 17 వ సౌర యాగం ఘనంగా పూర్తయింది. ఈ సందర్భం గా అన్నపూర్ణ సమేత విశ్వేశర స్వామి ఆలయ ప్రాంగణం, ట్రాన్కో కార్యాలయం ఆవరణలో ఉషా ఛాయా పద్మిని సూర్య నారాయణ ని (భాస్కరుని) కల్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చక బ్రహ్మ కౌతవరపు విశ్వనాథ శర్మ అద్వర్యం లో శశిశేఖరా మిత్ర బృందం చేపట్టిన ఈ కళ్యాణ ఉత్సవం లో ఆలయ ఈ.ఓ నామా సూర్య ప్రకాశ రావు, చెబోలు సూరిబాబు, చిర్రావురి పట్టాభి శర్మ దంపతులు నిర్వహించారు. వ్యాఖ్యాత గా గజ్జరం హై స్కూల్ తెలుగు పండిట్ వ్యవహరించారు. వివిధ గ్రామల నుండి భక్తులు విచ్చేసి కల్యాణ ఉత్సవాన్ని తిలకించి, భారీ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.

